కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 20 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 13, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## రాజపేటలో పిడుగు పాటుకు 50 గొర్రెల మృతి



2



## చర్యలు అందరిపైనా.. లేక తనపైనేనా?

మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్

2

# పెట్టుబడులతో... జన్మభూమికి రండి

## జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి




- అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడుతున్న తెలంగాణ
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని వ్యాఖ్యలు
- మూసీ పునరుజ్జీవానికి అడ్డుపడుతున్న అభివృద్ధి నిరోధకులు
- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి

**హైదరాబాద్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్)** అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని, రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని, ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపు నిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



## విజయసాయిరెడ్డి ఓ బట్టేబాజ్

### విజయసాయి చరిత్ర త్వరలో బయట పెడతా

### మద్యం కుంభకోణంతో సంబంధం లేదు

### రాజ్‌కసిరెడ్డి ఆడియో విడుదల

**అమరావతి ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు. మద్యం స్కామ్‌లో సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చింది. దీనిపై న్యాయస్థానానికి వెళ్లాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయరక్షణ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నాను. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. నా న్యాయపోరాటం పూర్తయిన తర్వాత మీడియాను పిలిపించి ఆయన చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ఆడియోలో పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌లో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి ఎట్టకేలకు స్పందించాడు. అయితే, ప్రత్యక్షంగా కాకుండా ఓ ఆడియో సందేశం పంపి సంచలనానికి తెరలేపాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చాడు. అంతేకాదు, తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన కామెంట్స్ చేశాడు. లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా ..మిగతా 2లో



2

## కూటమి ఖాతాలోకి విశాఖ మేయర్

ఓటింగ్‌లో పాల్గొన్న 74 మంది కూటమి సభ్యులు

ఎన్నికను బహిష్కరించిన వైకాపా

మేయర్ రేసులో పీలా శ్రీనివాస్

అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్

## ఏపీ ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత

మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు



2



## మంత్రులకు తప్పిన ప్రమాదం

2

## బీఆర్ఎస్ రజతోత్సవం... తెలంగాణ ఇంటి పండగ



ఒక్క జింకను చంపిన సల్మాన్ ఖాన్‌ను జైల్లో పెట్టారు

మరి నాలుగు జింకలను చంపిన రేవంత్ రెడ్డిని జైల్లో ఎందుకు పెట్టరు

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుంది

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్)** తెలంగాణలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తుపాను వేగంతో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, చేవెళ్లకు త్వరలో ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ ఇరవై ఐదేళ్ల ..మిగతా 2లో




2

## మే 6వ తేదీ నుండి... రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

నాణ్యమైన విత్తనం రైతుకి నేస్తం పేరిట

జూన్ రెండవ తేదీ నుండి సదస్సులు

వ్యవసాయ విశ్వవిద్యాలయం వినూత్న కార్యక్రమాలు

ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య



## ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణను... కాంగ్రెస్ పాటించాలి

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు

ప్రతి ఒక్కరితో మాట్లాడండి

కేవలం మీడియా, సోషల్ మీడియాను నమ్ముకుంటే సరిపోదు

బూత్ స్థాయి నుండి పార్టీని నిర్మించు కుందాం

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి

2

## ఏపీ లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి విచారణ

లాయర్‌తో కలిసి సిట్ విచారణకు హాజరు




2

## ఈ యేటి చివర్లో... భారత్‌లో మస్క్ పర్యటన

ట్వీట్ చేసిన టెస్లా అధినేత



2

# కూటమి ఖాతాలోకి విశాఖ మేయర్

**ఓటింగ్‌లో పాల్గొన్న 74 మంది కూటమి సభ్యులు**

**ఎన్నికను బహిష్కరించిన వైకాపా**

**మేయర్ రేసులో పీలా శ్రీనివాస్**

**అభివృద్ధి కోసమే అవిశ్వాసం అన్న పల్లా శ్రీనివాస్**

**విశాఖపట్నం ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** విశాఖ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయవంతమైంది. సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరు కావడంతో అవిశ్వాసం నెగ్గింది. శనివారం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవగా, హెడ్ కౌంట్ అనంతరం అందరి వద్ద సంతకాలు తీసుకున్నాక ఓటింగ్ జరిగింది. ఓటింగ్‌లో 74 మంది సభ్యుల బలంతో కూటమి విజయం సాధించింది. అయితే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ బహిష్కరించింది. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై కూటమి నెగ్గడంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంబరాలు చేసుకున్నాయి. అయితే ముందున్న 74 మెజార్టీలో ఆఖరి నిమిషంలో ఒకరు జారుకోవడంతో కూటమి నేతల్లో ఆందోళన చోటు చేసుకుంది. కానీ ఆఖరి నిమిషంలో మాజీ మంత్రి కూతురు ప్రియాంక చేరికతో విజయం సొంతమైంది. 63 మంది కార్పొరేటర్లు, 11 మంది ఎక్స్ అఫీషియల్ సభ్యుల ఓటింగ్‌తో కూటమి విజయం సాధించింది. ఇక కూటమి నుంచి మేయర్ అభ్యర్థి రేసులో పిలా శ్రీనివాస్ ఉన్నారు. ఎలాగైనా మేయర్ పీఠం దక్కించుకోవాలన్న కూటమి నేతల ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. 74 సభ్యుల కూటమి బలంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గారు. నాలుగేళ్ల క్రితం జీవీఎంసీ ఎన్నికలు జరిగాయి. మొత్తం 98 వార్డులకు గాను వైసీపీ 58 వార్డులను గెలుచుకుంది. దీంతో 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి మేయర్ పీఠంపై కూర్చున్నారు. ఇండిపెండెంట్‌లుగా




గెలిచిన నలుగురు, టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైసీపీలో చేరారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్లలో చాలా మంది టీడీపీ, జనసేన గూటికి చేరిపోయారు. 19 మంది కార్పొరేటర్లు టీడీపీలో, 9 మంది జనసేనలోకి వెళ్లారు. అలాగే ఇండిపెండెంట్‌లు కూడా టీడీపీ, జనసేన పార్టీలోకి చేరిపోయారు. ఈ క్రమంలో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తూ 58 మంది కార్పొరేటర్ల సంతకాలు చేసి గత నెల 21న జీవీఎంసీ ఇన్‌చార్జ్, కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. సంతకాల ధృవీకరణ కూడా జరిగిపోయింది. దీంతోశనివారం అవిశ్వాస తీర్మానంపై కోసం ప్రత్యేకంగా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు.

అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 74 మంది సభ్యుల మద్దతు అవసరం. ఆ దిశగా వైసీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కార్పొరేటర్లను తమ వైపుకు లాక్కునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. అంతే కాకుండా వారికి భారీగా నజరానాలు కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. మరోవైపు టీడీపీ కార్పొరేటర్లు అంతా కూడా మలేషియాలోనే ఉన్నారు. అవిశ్వాసం వీగిపోయేలా చేసేందుకు వైసీపీ ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రత్యేక సమావేశానికి 74 మంది కూటమి సభ్యులు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. గ్రేటర్ విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి. ఇప్పుడు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎవరు,డిప్యూటీ- మేయర్ ఎవరు అనేదానిపై దృష్టిసారించింది. మేయర్, డిప్యూటీ- మేయర్ పై టీడీపీ, జనసేన మధ్య చర్చలు సాగుతున్నాయి.. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం 96వ వార్డు టీడీపీ కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించే ఛాన్స్ ఉంది.. ఇక, డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు లభించే అవకాశం ఉడగా, డిప్యూటీ మేయర్ జియ్యానీ శ్రీధర్ పై ఇచ్చిన అవిశ్వాసంపై ఈనెల 26వ తేదీన ఓటింగ్ జరగబోతోంది. మేయర్, డిప్యూటీ- మేయర్ పదవులు ఖాళీ అయిన తర్వాత ఎన్నికల సంఘానికి కొత్త మేయర్, డిప్యూటీ- మేయర్ పేర్లను పంపించనుంది. ప్రభుత్వం. ఈ పక్రియ పూర్తయ్యే సరికి గరిష్టంగా నెల రోజులు పట్టే అవకాశం ఉందంటున్నారు. మరోవైపు అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. జీవీఎంసీ మేయర్ పీఠాన్ని సీఎం చంద్రబాబుకు గిఫ్టుగా ఇచ్చాం. సంవత్సరకాలం ఉండగా విశ్వాసం ఎందుకు పెట్టారని కొందరు అన్నారు. విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు. అవిశ్వాస తీర్మానం విజయానికి జిల్లా ప్రభుత్వ ప్రతినిధులు ఎంతో కృషి చేశారు. అందరం సమిష్టిగా జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని పల్లా శ్రీనివాసరావు అన్నారు.



## చర్యలు అందరిపైనా.. లేక తనపైనేనా?

**మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్**

**హైదరాబాద్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీ ట్వీట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

## ఏపీ ఎమ్మెల్యే ఫామ్‌హౌజ్ కూల్చివేత

**మియాపూర్‌లోనూ ఆక్రమణల తొలగింపు**

**హైదరాబాద్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** హైడ్రా మరోమారు దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది. ఆక్రమణలకు పాల్పడిరది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టులో కేసు పెండిరగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. ఇకపోతే అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మియాపూర్ వరల్డ్ వన్ స్కూల్ వెనుక ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. షెడ్లను జెసిబిల సహాయంతో కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. గతంలో సంబంధిత వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వే నెంబర్ 213, 214 ,215 ,216 లో స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ రోడ్డుకు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో శ్రీరంగపురం కాలనీ, సుందరయ్య కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ లతో పాటు- సుమారు 7, 8 కాలనీ స్థానికులు హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. రహదారి కబ్జా చేసి చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు. అక్రమ కట్టడాలపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని,కానీ, ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేయడం సంతోషంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి బాధిత కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ యేటి చివర్లో... భారత్‌లో మస్క్ పర్యటన

**ట్వీట్ చేసిన టెస్లా అధినేత**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** భారత్‌లో పర్యటించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ తెలిపారు. ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తనతో మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎలాన్ మస్క్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. అయితే గతేడాది సాధారణ ఎన్నికలకు ముందే ఎలాన్ మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. అప్పట్లో ఆయన మన పొరుగు దేశం చైనాలో పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో సంభాషించారు. నూతన సాంకేతికత, ఆవిష్కరణలపై పరస్పరం సహకరించుకోవటంపై ప్రధానంగా చర్చించారు. ఈ రెండు రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతానికి భారత్ కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా చర్చించిన అంశాలపై ఇరువురు సమాలోచనలు జరిపారు. కాగా టెస్లా కార్లు భారతీయ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్న క్రమంలో ఎలాన్ మస్క్ భారత్‌కు వస్తున్నారు. అంతేకతాకుండా భారత్- అమెరికా మధ్య సుంకాల భారం తగ్గించుకునేందుకు ఇరు దేశాలు ట్రేడ్ అగ్రిమెంట్ కోసం ప్రయత్నిస్తున్నాయి. ఏప్రిల్ 21 నుంచి 24 వరకు యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మస్క్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ సంస్థలు భారత విపణిలో అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే షోరూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టిన ఆ సంస్థ. భారత్ రోడ్లపై 'మోడల్ వై' కారును పరీక్షిస్తోంది. తాజాగా ముంబయి-పుణె జాతీయ రహదారిపై ఈ కారు దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇదిలా ఉండగా స్టార్ లింక్ ప్రతినిధులు ఇటీవల వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. ప్రముఖ టెలికాం కంపెనీలైన ఎయిర్‌టెల్, జియో ఇప్పటికే స్టార్ లింక్ సేవల కోసం స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందం చేసుకున్నాయి. కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఈ క్రమంలో మస్క్ పర్యటన ఆసక్తికరంగా మారింది.

## మే 6వ తేదీ నుండి... రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**నాణ్యమైన విత్తనం రైతుకి నేస్తం పేరిట**

**జూన్ రెండవ తేదీ నుండి సదస్సులు**

**వ్యవసాయ విశ్వవిద్యాలయం వినూత్న కార్యక్రమాలు**

**ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 116వ అకడమిక్ కౌన్సిల్ సమావేశం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అధ్యక్షతన శనివారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్ హాల్ లో జరిగింది.ఈ సమావేశ వివరాలను ఉపకులపతి మీడియాకు వివరించారు.ఆరు నెలల క్రితం విశ్వవిద్యాలయం ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన తాను విశ్వవిద్యాలయంలో అనేక పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టానన్నారు. భవిష్యత్తులోనూ అవి సాగుతాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, మార్కెట్ పరిస్థితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీల నేపథ్యంలో శాస్త్రవేత్తల పరిశోధనలు మారాలని ఆయన సూచించారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి కాలానుగుణంగా పునర్వ్యవస్థీకరణ అవుతోందని తాను ఆ దిశగానే వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మార్పులకు శ్రీకారం చుట్టానన్నారు. విశ్వవిద్యాలయంలో సుమారు 300 బోధన సిబ్బంది ఖాళీల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరామన్నారు.ఈ ఎంపిక పూర్తిపారదర్శకతతో చేపడతామన్నారు. ఉద్యోగాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పూర్తి న్యాయం చేస్తామన్నారు. విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించిందని జానయ్య తెలిపారు.అందులో భాగంగా తొలుత 10 మంది నేపాల్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా పిహెచ్.డి,చేసిన ప్రతి విద్యార్థికి నెలకి 30 వేల రూపాయలతో ఉపకార వేతనం ఇస్తూ రెండేళ్ల పాటు విశ్వవిద్యాలయంలోనే పోస్ట్ డాక్టోరల్ అకడమిక్ అప్రెంటిస్ షిప్ చేసుకునే అవకాశం ఇస్తూ వారి సేవలను విశ్వవిద్యాలయం వినియోగించుకుంటుందన్నారు. ప్రభుత్వం ఎప్పుడు కొత్త వ్యవసాయ కళాశాలల్ని ఏర్పాటుచేసినా అందుకు అవసరం అయిన చర్యలు తీసుకోవడానికి అకాడమిక్ కౌన్సిల్ సంసిద్ధత వ్యక్తం చేసిందని వివరించారు. అదేవిధంగా రైతాంగానికి మరింత విస్తృత సేవలు అందించడానికి రెండు కొత్త కార్యక్రమాలని త్వరలో అమలు చేయనున్నామని ప్రకటించారు. "నాణ్యమైన విత్తనం -రైతుకి నేస్తం" పేరిట వచ్చే జూన్ రెండో తేదీన రాష్ట్రంలోని 12 వేల రెవెన్యూ గ్రామాల్లో ఒక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.వరి, కందులు,పెసలు, మినుములు,జొన్న పంటలకు సంబంధించి ఒక గ్రామంలో 3-5 మంది రైతుల చొప్పున సుమారు 40 వేల మంది రైతులకు నాణ్యమైన విత్తనం అందిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.అదేవిధంగా యూరియా వాడకం, పురుగు మందుల సక్రమ వినియోగం,నీటి సమర్ధ యాజమాన్యం వంటి 5-6 అత్యవసర సాగుకి సంబంధించిన అంశాలపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు మే 6వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతల అవగాహన కార్యక్రమం, నిర్వహిస్తామన్నారు.వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఒక్కో శాస్త్రవేత్త బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థి,పీజీ విద్యార్థులతో కలిసి వారానికి ఒక గ్రామం చొప్పున 6 వారాల్లో 6 గ్రామాలు సందర్శిస్తారని ఉపకులపతి వివరించారు. విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమ 10 ర్యాంకుల జాబితాలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. ఈ అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవం... తెలంగాణ ఇంటి పండగ

మొదటి పేజీ తరువాయి...

పండుగ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అని తెలిపారు. ఎన్టీఆర్ - టీడీపీ తర్వాత ఇరవై ఐదేళ్ల పాటు పార్టీని నడిపింది కేసీఆర్ మాత్రమేనని ఉద్ఘాటించారు. టీడీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. కేసిఆర్ తెలంగాణ కోసం కష్ట పడి 2001 లో ఢిల్లీని సైతం వణికించి తెలంగాణ సాధించారన్నారు. ఒంటరిగా తెలంగాణ సాధించిన వ్యక్తి కేసీఆర్ అని గుర్తు చేశారు. కులబలం, ధనబలం లేకుండా కేసీఆర్ పార్టీని స్థాపించారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్కు హైదరాబాద్ నగరంలో గతంలో స్థలం ఇవ్వలేదని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఇస్తే నాటి ప్రభుత్వం ఆఫీసును ఖాళీ చేయించిందని ఆరోపించారు. హైదరాబాద్లో బీఆర్ఎస్ సూపర్ హిట్ అయిందని ఉద్ఘాటించారు. హైదరాబాద్ బయట కాంగ్రెస్ చేతిలో ప్రజలు మోసపోయారని అన్నారు. రేవంత్ రెడ్డి తన అన్న ఇల్లును ఎందుకు కూలగొట్టరని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చారని అన్నారు. 17నెలల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుదేలయిందని అన్నారు. పథకాలకు పైసలు లేవని, లక్షన్నర కోట్లు పెట్టి మూసీ కడతానని రేవంత్ రెడ్డి ఇప్పుడు అంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్లో హైడ్రా, మూసీ,సెంట్రల్ యూనివర్సిటీ భూముల పేరుతో సీఎం రేవంత్రెడ్డి అరాచకాలు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఈ సందర్భంగా సల్మాన్ ఖాన్ కృష్ణ జింకల కేసును ప్రస్తావిస్తూ ఒక్క జింకను చంపిన సల్మాన్ ఖాన్ను జైల్లో పెడితే, మరి నాలుగు జింకలను చంపిన రేవంత్ రెడ్డిని ఏం చేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. సందట్లో సడేమియాలా బీజేపీ నేతలు అధికారం కోసం ఆశపడుతున్నారని చెప్పారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులపై ఒక్క మాట కూడా మాట్లాడరని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు.ఇద్దరు కేంద్రమంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఇద్దరు కేంద్రమంత్రులతో తెలంగాణకు ఎలాంటి ఉపయోగం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. 17నెలల్లో తెలంగాణకు బీజేపీ చేసిన ఒక్క పైసా పని లేదని మండిపడ్డారు. పేరు చెప్పకుండా తాను ఒక బీజేపీ ఎంపీని అంటే గుమ్మడి కాయల దొంగల్లాగా అందరూ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ను నమ్మి మొన్ననే మోసపోయాం. ఈసారి బీజేపీని నమ్మితే మళ్లీ మోసపోతామని ప్రజలు భయ పడుతున్నారని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ పై ఈడీ ఛార్జ్ షీట్ పెడితే రేవంత్రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డిలది దృఢమైన బంధమని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో మోదీ ఎందుకు విచారణ చేయించడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. పొంగులేటి ఇంటిమీద ఈడీ రైడ్ జరిగితే దానిమీదా ఏవరూ మాట్లడరని, హెచ్ సి యు, అంశం, ఆర్ ఆర్ టాక్స్ తెలంగాణ నడుస్తోంది అని నేను చెప్తే సిబిఐ, ఈడి నీ పంపాలని అడిగితే ప్రధాని సప్పుడు లేదన్నారు.

## విజయసాయిరెడ్డి.. ఓ బట్టేబాజ్

మొదటి పేజీ తరువాయి...

పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత విజయసాయి రెడ్డి చరిత్ర బయట పెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయ సాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు.

## రాజపేటలో పిడుగు పాటుకు 50 గొర్రెల మృతి

**రాజపేట ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** రాజపేట మండలం మండల కేంద్రంలోని రేణిగుంట గ్రామంలో అకాల వర్షంతో కురిసిన ఉరులు మెరుపులు జల్లులతో పిడుగుపాటుతో సుమారు 50,గొర్రెలు మౌలికలు మృతి చెందాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు. రేణిగుంట గ్రామంలో అనంతరం గొర్రె కాపర్ల యజమాని బండి, మల్లయ్యను ఓదార్చి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చెబుతూ ఆర్థిక సాయం అందజేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు ఫోన్ చేసి పారి రైతు మల్లయ్యను ఆదుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏం సి డైరెక్టర్ బాలరాజు గౌడ్, రేణిగుంట మాజీ,ఎంపీటీసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు తప్పిన ప్రమాదం

**నాగర్‌కర్నూల్ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపిలు, భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## ఏపీ లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి విచారణ

**విజయవాడ ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ శనివారం ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను దాదాపు 8 గంటల పాటు-సిట్ బృందం విచారించింది. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి సంతకాలు తీసుకుంది. వివిధ అంశాలపై ఆరా తీసిన అధికారులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మరోసారి ఆయన్ను పిలిచే అవకాశముంది. మిథున్ రెడ్డి తన లాయర్‌తో కలిసి వియాచరణకు హాజరయ్యారు. కోర్టు ఉత్తర్వుల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని విచారించారు. మద్యం పాలసీ రూపకల్పన, మిథున్‌రెడ్డి ప్రమేయం, డిస్టిలరీ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్లపై సుదీర్ఘంగా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డికి చెందిన ఆడాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎంతమేర కొనుగోళ్లు చేసిందని ప్రశ్నించినట్లు- సమాచారం. రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరులు చాణక్య రాజ్, అవినాష్‌రెడ్డిలతో మిథున్‌రెడ్డికి ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీల గురించి సిట్ అధికారులు ప్రశ్నించారు. కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానాలు దాటవేసినట్లు- సమాచారం. అయితే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి వేధిస్తోందని వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి ఆరోపించారు.

# ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణను కాంగ్రెస్ పాటించాలి

**ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు**

**ప్రతి ఒక్కరితో మాట్లాడండి**

**కేవలం మీడియా, సోషల్ మీడియాను నమ్ముకుంటే సరిపోదు**

**బూత్ స్థాయి నుండి పార్టీని నిర్మించు కుందాం**

**తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి**

**హైదరాబాద్ ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సభ్యులు మనిషి మనిషినీ కలుస్తుంటారని.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కూడా అదే తరహాలో ప్రజలను కలవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. ప్రభుత్వ పథకాలు, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కేవలం మీడియానో, సోషల్ మీడియానో నమ్ముకుంటే సరిపోదని స్పష్టం చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ముఖాముఖిగా మాట్లాడాలని అప్పుడే ప్రజలు నాయకులకు, పార్టీకి, ప్రభుత్వానికి దగ్గరవుతారని చెప్పారు. గాంధీభవన్‌లో చేవెళ్ల, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమీక్షా సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ మహేషకుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రులు గీతారెడ్డి, షబ్బీర్ అలీ, పార్టీ నేతలు కేఎల్‌ఆర్, ఎ.చంద్రశేఖర్ తదితరులు కూడా పాల్గొన్న ఈ సమావేశంలో మీనాక్షి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎందుకు తీసుకెళ్లలేక పోతున్నారని సమీక్ష సందర్భంగా పార్టీ నేతలను మీనాక్షి ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న పదేళ్లు పార్టీని బతికించుకున్న నేతలకు క్షేత్రస్థాయిలో ప్రాధాన్యత లేకుండా పోయిందని.. అధికారాలన్నీ కొత్తగా పార్టీలోకి వచ్చిన వారి వద్దే ఉన్నాయని పలువురు సీనియర్లు బదులిచ్చారు. ప్రభుత్వ, పార్టీ పదవుల్లో పాత నేతలకు ప్రాధాన్యత ఇవ్వకుంటే కష్టమేనని పేర్కొన్నారు. ప్రజల్లోకి చొచ్చుకుపోవాలంటే నేతలు, కార్యకర్తలకు ప్రభుత్వ పదవులో, పార్టీ పదవులో ఉండాలని.. అలాంటివేమీ లేకపోవడం సమస్యగా మారిందని కొందరు నేతలు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పాత, కొత్త నేతల మధ్య సమన్వయం కోసం ఒక పరిష్కార మార్గాన్ని ఆలోచించాలని సూచించారు.

దీనిపై మీనాక్షి నటరాజన్ స్పందిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన నుంచి వచ్చాక ఆయనతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని ఆలోచిస్తామని తెలిపారు. పార్టీని నమ్ముకుని ఉన్న వారికి పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్నికలప్పుడు హడావుడిగా బూత్ కమిటీలు వేయడం కాకుండా.. ఇప్పుడే గ్రామస్థాయి నుంచీ పార్టీ నిర్మాణం చేపడతామని, దీనితో స్థానిక ఎన్నికల్లో కూడా ప్రయోజనం ఉంటుందని చెప్పారు. కాగా, చేవెళ్ల లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ ఓటమికి కారణాలను మీనాక్షి ఆరా తీశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ మాట్లాడుతూ... నాయకులు పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో వెనుకబడి పోతున్నామని పేర్కొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి.. అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

# లెవెల్ విన్నర్స్ ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో హత్య

**షాద్ నగర్ లో వీడిన హత్య కేసు మిస్టరీ**

**మీడియా సమావేశంలో ఇంచార్జ్ డీసీపీ శ్రీనివాస్ వెల్లడి**



**షాద్ నగర్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** షాద్ నగర్ లో లెవెల్ విన్నర్స్ క్యాసినో ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో ఓ వ్యక్తిని సుపారి ఇచ్చి మరి దారుణంగా పొడిచి హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తి చేతిపై "జై బాలయ్య అనే పచ్చబొట్టు" తప్ప ఇతర వివరాలు కనిపించలేదు. ఈ కేసును సవాలుగా స్వీకరించిన షాద్ నగర్ పోలీసులు అనతి కాలంలోనే కేసు మిస్టరీని ఛేదించి ఫలితం రాబట్టారు. ఈ సుపరి హత్య కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఒక కారు మూడు మొబైల్స్ ఫోన్లను సీజ్ చేశారు. శనివారం శంషాబాద్ ఇంచార్జ్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 12వ తేదీన లింగారెడ్డిగూడెం శివారులో ఎంఎస్ఎన్ కంపెనీ సమీపంలో ఎన్హెచ్ 44 రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో గుర్తుతెలియని దాదాపు 30 సంవత్సరాల యువకుడు హత్యకు గురై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు వ్యక్తి గొంతు కోసి కడుపులో కత్తిపోట్లతో దారుణంగా పొడిచి చంపారు. అతడి చేతి పై జై బాలయ్య అనే పచ్చబొట్టు ఉండడంతో కేసులో ప్రధానంగా సంచలనం రేకెత్తించింది. క్రైమ్ నెంబర్ 395/ 2025 అండర్ సెక్షన్ 103 బిఎన్ఎస్ ప్రకారం పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తి కాబట్టి పంచాయతీ కార్యదర్శి బుద్ధ ప్రవీణ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్ బెట్టింగ్ నేపథ్యంలో కిలారి సాయి రాహుల్ (23) హత్యకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు పరిధిలోని చిన్నదేవుల పురం గ్రామానికి చెందిన సాయి రాహుల్ అతడి స్నేహితుడు అదే గ్రామానికి చెందిన శాఖమూరి వెంకటేష్ ప్రధాన సూత్రధారి. కేసు ఛేదించిన విధానాన్ని ఇన్చార్జి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. ఆరాంఘర్ చౌరస్తా వద్ద షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ నేతృత్వంలో డిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శరత్ తదితర సిబ్బంది కేసును పరిశోధించి ఫలితం సాధించినట్లు తెలిపారు. అడిషనల్ డిసిపి కె రామ్ కుమార్ ఇంచార్జ్ ఏసిపి హుస్సేన్ నాయుడు టెక్నికల్ సీఐ సంజయ్ కుమార్ అదేవిధంగా ఎస్ ఓ టి తదితర విభాగాల అధికారుల బృందం కేసు పురోగతికి సహకరించినట్లు అధికారి తెలిపారు. వీరికి తగిన రివార్డులను కూడా పై అధికారులతో ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

## స్లాట్ బుకింగ్ ను నిరసిస్తూ.. బంద్ పాటించిన డాక్యుమెంట్ బ్రోకర్లు

**ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్**

**కార్యాలయం వద్ద నిరసన**



**ఉప్పల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** స్లాట్ బుకింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు కార్యాలయాల వద్ద దస్తావేజు లేఖరులు బంద్ పాటిస్తున్నారు. శనివారం ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్స్ బంద్ పాటించారు. తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యకులు జన్నాల్ శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రామకృష్ణ గౌడ్ లు బంద్ కొనసాగుతున్న పలు ప్రాంతాలను సందర్శించి దస్తావేజు లేకరులకు సంఫీభావం తెలియజేశారు. దశబ్దాల కాల%శీ%గా ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధిగా తాము డాక్యుమెంట్ ప్రిపరేషన్ సెంటర్ లు నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటే అది కూడా ఓర్వలేని ప్రభుత్వం ఈ స్లాట్ బుకింగ్ విధానం ద్వారా తమ బ్రతుకులు రోడ్డున పడేసేందుకు ప్రయత్నం చేస్తోందని వారు వాపోయారు. తాము స్వయం ఉపాధి పొందుతూ చదువుకున్న కొంతమంది యువకులను తమ ఆఫీసుల్లో నియమించుకుని వారికి కూడా ఉపాధి కల్పిస్తున్నామని ఒకవేళ స్లాట్ బుకింగ్ విధానం కనుక అమలైతే పనులు లేక రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది బ్రతుకులు రోడ్డున పడతాయన్నారు. ఇప్పటికైనా తమ సేవలను గుర్తించి తమకు లైసెన్స్ ల ద్వారా గుర్తింపు ఇవ్వాలని వారు కోరారు. బంద్ కార్యక్రమంలో ఉప్పల్ సీనియర్ దస్తావేజు లేఖరులు నాయకులు రంగ నందీశ్వర్ గౌడ్, మొత్కూరి అరవింద్ శర్మ, పూజల ప్రభాకర్, జగదీశ్ లాల్, నాయిని శ్రీకాంత్ రెడ్డి, సుభాష్, సాయి, శేషు, బండారి కృష్ణ తదితరులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయకపోతే బంద్ కొనసాగిస్తామని తెలియజేశారు.

## పెరుమాండ్ల రామకృష్ణకు దళిత రత్న అవార్డు

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం
- పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్న పేదల డాక్టర్
- ప్రజా సంఘాల జేపీసీ చైర్మన్ మాదాసి సురేష్



**వరంగల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మహనీయుల బాటలో నిరంతరం పయనిస్తూ సమ సమాజానికై నిరంతరం పాటు పడుతున్న గొప్ప నాయకుడు పేదల డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అని ప్రజాసంఘాల జేపీసీ చైర్మన్ మాదాసి సురేష్ కొనియాడారు. దళిత రత్న అవార్డు పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణను శనివారం మండలంలోని అక్కంపేట,నాగయ్య పల్లె గ్రామాలలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడంతో దళిత, బహుజన ప్రజల సమస్యలపై పోరాడడంలో,పరిష్కరించడంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తన ప్రాణం ఉన్నంతవరకు ప్రశ్నించే గొంతుకగా నిలుస్తూ పేదలు,దళితులు, బహుజన వర్గాలు,మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతానని,వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్,జై సంవిధాన్ పరకాల నియోజకవర్గం ఇంచార్జి కూచన రవళి రెడ్డి,దళిత ప్రజా సంఘాల నాయకులు సిలువేరు బిక్షపతి,జినుక అశోక్,మాదాసి రాజు,నన్నే బోయిన మల్లికార్జున్, సిలువేరు రాజు,మాదాసి బిక్షపతి, గిన్నారపు ప్రమీల, గిన్నారపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి: వీహెచ్పి డిమాండ్

**ఉప్పల్ రింగ్ రోడ్డులో విశ్వహిందూ**

**పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధర్నా**



**ఉప్పల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న అమానుష దాడులకు నిరసనగా విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్డులో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, హిందువులపై దాడులకు తలబడుతున్న జీహాదీ మూకలను వెంటనే అరెస్టు చెయ్యాలని, బెంగాల్ లో తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. బెంగాల్ హింస విషయమై విశ్వహిందూ పరిషత్ డిమాండ్లతో కూడిన మెమోరాండం ను మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నాలో ముఖ్య అతిదిగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహ కార్యదర్శి తొట భాను ప్రసాద్ మాట్లాడుతూ హిందువులపై దాడులు చేస్తున్న జీహాదీలపై కఠిన చర్యలు తీసుకుని, బెంగాల్లో వెంటనే రాష్ట్రపతి పాలన విధిచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహంకాలి విభాగ్ సంఘటన కార్యదర్శి నాగమల్ల శ్రీనివాస్ ,విభాగ్ సహ కార్యదర్శి రాఘవేందర్, జిల్లా అధ్యక్షులు ముక్తా నాగ రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శి టి రమేష్ రెడ్డి, జిల్లా సహ కార్యదర్శి రమేష్, జిల్లా బజరంగ్దళ్ సంయోజక్ సునిల్ నాయక్, బజరంగ్దళ్ జిల్లా సహ సంయెజక్ అరవింద్, దుర్గవాహిని జిల్లా సంయోజిక క్రిష్ణ వేణి, మేడిపల్లి ప్రఖండ అధ్యక్షుడు ప్రభాకర్, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు. వి హెచ్ పి.బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి, మహేష్ కుమార్, బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర, బలవంత చారి, గొనె శ్రీకాంత్, కాటేపల్లి రవీందర్ రెడ్డి, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, గొరిగ వెంకటేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బేండే శ్రీనివాస్ వంజరి దువ్వాళ రమేష్, మద్దెల పద్మ, నామ అనిత భాస్కర్ రెడ్డి, ప్రకాష్ సందీప్ యాదవ్ వెంకట్ వినయ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.


## గోసేవ అంటేనే గోవిందుడి సేవ

**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

**తితిదే కర్నూలు నిర్వాహకులు డా. మల్లు వేంకటరెడ్డి**



**కర్నూలు/తుగ్గలి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** గోసేవ గోవిందుడిసేవ వేరుకాదని, ఒక్కటేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో తుగ్గలి మండలం, రామలింగాయ పల్లి గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం గో ఆధారితమైన దేశమని, గో సేవ వల్ల గోవిందుని సేవతో పాటు దేశ సేవ కూడా చేసినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా వారు గోమాత విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, లక్ష్మీదేవి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.వన్నూరప్ప, నాగేష్, రంగన్న, డీలర్ శ్రీనివాసులు, చెన్నంపల్లి, రామయ్య, బలరాముడు, పరశురాముడు, రామ లక్ష్మన్న, ఎన్.శ్రీనివాసులు, వి.హరి, శ్రీరాములు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



ఇల్లందు గవర్నమెంట్ మెన్ రోడ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టీ.వీ.ఆర్.ఎన్ స్వామి హెచ్ఎం అండ్ ఎంఈఓ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఏక్తా హౌస్ టీం సభ్యులు తదితరులు.

*-ఇల్లందు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## ఆలయ పునర్నిర్మాణానికి కార్పొరేటర్ భూమి పూజ



**చిలుకానగర్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారంగా ఆలయ పునర్నిర్మాణ చేపట్టి మాట నిలబెట్టు కుంటానని అన్నారు. ఆలయాలు నిర్మించే అవకాశం అందరికీ దొరకదని ఇది నాకు పూర్వజన్మ సుకృతం అని పునర్నిర్మాణం లో తమ పూర్తి సహకారం ఉంటదని, ఆలయ నిర్మాణం అన్ని హంగులతో నిర్ణీత సమయంలో ఆలయ నిర్మాణం అయ్యేలా చూస్తానన్నారు. పునర్నిర్మాణ కార్యక్రమంలో అర్చకులు కన్నయ్య పంతులు, ఉప్పల్ గ్రామ పుర ప్రముఖులు బొమ్మల శ్రీరాములు, బొమ్మల సుధాకర్, టిఆర్ఎస్ నాయకులు కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, మార్కా శీను, గణేష్,శ్యామ్ బస్తివాసులు జంగయ్య, కృష్ణ, శ్రవణ్,రవి కుమార్, సురేష్, జగదీష్, బస్తీ మహిళలు నరసమ్మ, హంసమ్మ, జయమ్మ, సమంత, సత్యమ్మ, ఎల్లమ్మ, ఇజ్జ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో స్వచ్ఛ ఆంధ్ర



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ నగరాల నిర్వహణతో చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కల సహకారం అవుతుందని,చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్ గంటా రమేష్ దుర్గాప్రసాద్ వినయ్ సుబ్బయ్య మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు ప్రవీణ్ లక్ష్మణ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన మహిళా హెూంగార్డు

**ఘనంగా సన్మానించిన**

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హెూం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నందిపాడులో పేకాట రాయుళ్లపై కేసు నమోదు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని నందిపాడు గ్రామంలో ఉన్న పెద్దమ్మ గుడి వెనక బహిరంగ ప్రదేశంలో ముగ్గురు పేకాట ఆడుతున్నట్లు కొలిమిగుండ్ల పోలీసులకు శనివారం నాడు సమాచారం అందింది. కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు ముగ్గురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారు వద్ద నుండి 6,110రూపాయలు స్వాధీనం చేసుకుని ముగ్గురుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

## సిపిఐ కరీంనగర్ నగర నూతన కార్యవర్గం ఎన్నిక





**కరీంనగర్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సిపిఐ కరీంనగర్ నగర 11వ మహాసభలో నగర నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఐ నగర కార్యదర్శిగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి. సహాయ కార్యదర్శులుగా పైడిపల్లి రాజు న్యాలపట్ల రాజు. కోశాధికారిగా బీర్ల పద్మతో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులు 29 మంది కౌన్సిల్ సభ్యులను నూతనంగా ఎన్నుకోనైనదని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ నగరంలో సిపిఐ పార్టీని వాడవాడనా బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ జెండా మున్సిపల్ పై ఎగిరే విధంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఎన్నికకు సహకరించిన సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సువర్ణ పురంలో సీడీపీఓ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవం



**ఇల్లందు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం మామిడి గుండాల గ్రామపంచాయతి సువర్ణ పురం గ్రామంలో పోషణ పక్షోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తెలుసుకోవలసిన జాగ్రత్తలు, ఆకుకూరలు, పిల్లలు, బాలింతలకు పోషకాహారం, రక్త హీనత వంటి విషయాలు మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ అరుణకుమారి, సూపర్ వైజర్ కొమరమ్మ, ఏఎన్ఎం మల్లమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రొంపేడు సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ వైద్యులు రాచర్ల నర్సయ్య మృతి



**ఇల్లందు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని అంబజార్ కు చెందిన రాచర్ల నర్సయ్య ( 88) తె ల్ల వా ర ు జా మ ు న గుండెపోటుతో మృతి చెందారు. ఇల్లందు పట్టణ మండల పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎంతో కృషి చేశారు. వారి మరణం పట్ల కుటుంబ సభ్యులు, ఆర్ఎంపీ డాక్టర్లు వారి అసోసియేషన్ అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు దిగ్భ్రాంతి చెందారు. ఆయన మృతి పట్ల ఇల్లందు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు, ప్రభుత్వ వైద్యురాలు సాయి చరిష్మా సంతాపం ప్రకటించారు.

## పాకాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ర్యాలీ



**చంద్రగిరి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సర్పంచ్ కస్తూరి ఆధ్వర్యంలో సెక్రటరీ లావణ్య,తాసిల్దార్ సంతోష సాయి,ఎస్.ఐ యం.ఎన్.సంజీవ రాయుడులు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని చిత్తూరు రోడ్డు కూడలి నుండి పాకాల ఆర్టీస్ట్ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించి,ప్రజలలో అవగాహన కల్పించారు.ఇంటిని శుభ్రపరచుకోవడమే కాదు,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర సహకారం కావాలంటే ప్రజలు,ప్రజా ప్రతినిధులు,అధికారులు స్వచ్ఛంద సంస్థలు,ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు.ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047లో భాగంగా,రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.



చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ సూరినేనివారిపల్లిలో టిడిపి కార్యకర్త డి.జనార్ధన్ చౌదరి శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో కొంగర బాలాజీ,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

*-చంద్రగిరి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## మద్దినాయనపల్లిలో ఐదు మెగా వాట్ల పవర్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇ.ఇ)చిన్న రెడ్డప్ప రెడ్డి



**చంద్రగిరి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మద్దినాయనిపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో 5 మెగా వాట్స్ పవర్ ట్రాన్స్ ఫారం అదనంగా ఏర్పాటు చేశామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇ.ఇ)చిన్న రెడ్డప్ప రెడ్డి శనివారం తెలియజేశారు.ట్రాన్స్ ఫారం ఏర్పాటుకు కోటి తొమ్మిది లక్షల రూపాయలు వ్యయం అయిందని అన్నారు.పరిసరాలలో లో-ఓల్టేజ్ సమస్య రాకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ట్రాన్స్ ఫారం ఏర్పాటుకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు.తిరుపతి ఇఇ రూరల్ చిన్న రెడ్డప్ప రెడ్డి,తిరుపతి ఇఇ ఎంఆర్టి రవి కుమార్,డి.ఇ పాకాల జీవన్ కుమార్ రెడ్డి,డివై ఎంఆర్టి టిపిటి నాగ రాజు,ఎఇఇ రూరల్ పాకాల హరి ప్రసాద్,ఎఇ ఎంఆర్టి పిటిపి పూర్ణ,మోహన్ లు విచ్చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతనేని బాలాజీ నాయుడు, అనంతనేని బుల్లి నాయుడుతో కలిసి నూతన ట్రాన్స్ ఫారంను ప్రారంభించారు. పలువురు రైతులు కూటమి ప్రభుత్వం పట్ల,విద్యుత్ శాఖ వారి పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి గ్రామ ప్రజలు,రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉప్పల్ లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

### మానవాళి పాపప్రాయశ్చిత్తం యేసు సిలువ మరణము ద్వారానే: రెవ.గోన పిలిఫ్




**ఉప్పల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకొని, ఉప్పల్ ప్రాంతంలోని అన్ని చర్చిల పాస్టర్లు, క్రైస్తవ నాయకులు సమైక్యంగా కలిసి యేసుక్రీస్తు వారి సిలువ మరణము, పునరుత్థాన సందేశాలను ప్రకటించే సువార్త ర్యాలీ రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. ప్రపంచ శాంతికి, మానవుల పాపముల ప్రాయశ్చిత్తం కొరకు ప్రాణత్యాగం చేసి సిలువమరణం పొంది, తిరిగి మూడవ దినమున సమాధిని జయించి లేచిన యేసు క్రీస్తు ప్రభువును ప్రకటించడము ప్రతి క్రైస్తవ విశ్వాసి బాధ్యత. అలాంటి సువార్త ర్యాలీ ఉప్పల్ చర్చెస్ పాస్టర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్, ఆరాధన టివి పాల్ దేవప్రియం పుల్లా ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ ఉప్పల్ బస్టాండ్ నుండి స్వరూప్ నగర్, బీరప్పగడ్డ, లిటిల్ ఫ్లవర్ , ఉప్పల్ రింగ్ రోడ్ వరకు కొనసాగింది. యేసు సజీవుడు , ఆయన మృతినొంది తిరిగి లేచియున్నాడు. యేసు దేవుణ్ణి విశ్వసించి నిత్యరాజ్యం చేరండి. అంటూ నినాదాలు చేస్తూ పాటలు పాడుతూ సుమారు 300 మందితో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చైర్మన్ గోన పిలిప్, సెక్రెటరీ అగ్రిప్ప రాజు, ప్రెసిడెంట్ వసంత కుమార్, దండు యాకోబు, రమేష్ పాల్, యోహాను, బాషపాక కుమార్, తేజోమయ, బిసికె దేవదానం, జెరూషలేము మత్తయ్య, రాకేష్ జోస్పిన్ ఏనోషు ఎబ్బెజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన మాజీ కౌన్సిలర్ రవి నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని హర్షగూడ కు చెందిన రాములు ఆరోగ్య సమస్యల వల్ల ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నాడు. ఖర్చు అధికంగా కావడంతో ఆర్థిక పరిస్థితుల కారణంగా స్థానిక మాజీ కౌన్సిలర్ రవి నాయక్ ను సంప్రదించారు. ఆయన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయించాడు. వచ్చిన రూ.36 వేల చెక్ ను ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబ సభ్యులని కలిసి అందజేశారు. చెక్కును అందుకున్న వారు రవి నాయక్ కు, ఎమ్మెల్యే సబితా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### రికార్డ్ స్థాయిలో పంట దిగుబడి..

# సన్న బియ్యంపై అసత్య ప్రచారాలను ఖండించాలి

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రుల బృందం




**సిద్ధిపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** గతంతో పోల్చుకుంటే తెలంగాణలో పంట దిగుబడి రికార్డు స్థాయిలో జరిగిందని రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదాటించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి సీతక్క, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో పాటు ఇతర జిల్లా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సలహాలు దిశా నిర్దేశనం చేశారు.సన్న బియ్యం పంపిణీ తాగునీటి అంశాలపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో గతం కంటే ఎన్నడూ లేని విధంగా 2024-25 వానాకాలంలో 1,53 లక్షల మెట్రిక్ టన్నులు, వరి సాగు దిగుబడి కాగా యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి జరిగిందని అందుకు రైతులతో మమేకమై దిగుబడికి రికార్డ్ స్థాయిలో సహకరించిన అధికారులు అభినందించారు. ఇదే విధంగా కొనసాగేలా క్షేత్రస్థాయిలో సమీక్షిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మౌళిక వసతుల కల్పన, దాన్యం కొనుగోలు, బోనస్ పంపిణి మొదలైనవి ఆలస్యం కాకుండా, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటు కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు రావడానికి ముందుగానే రైతులకు దాన్యంలో తాలు, తరుగు లేకుండా చూసుకోవడం, యం.ఎస్.పి, బోనస్ రెట్లపై అవగాహన కల్పించాలని, ధాన్యానికి సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, పంట పూర్తిగా కోతకు వచ్చిన తరువాతే హర్వెస్టింగ్ జరిగేలా పర్యవేక్షించు కోవాలని సూచించారు. రాష్ట్రంలోని ఏ కొనుగోలు కేంద్రంలో చెల్లింపుల విషయంలో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. దొడ్డు, సన్న రకాల బియ్యాన్ని వేరువేరుగా తీసుకొని, వాటిని వేరువేరుగా నమోదు చేపట్టేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణరాష్టంలో ఉచితంగా సన్న బియ్యం పంపిణి అందరికి అందించాలనే దృడసంకల్పింతొ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి ప్రతిపక్షాలకు మింగుడు పడలేక సోషల్ మీడియాలో సన్న బియ్యం పంపిణిపై అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి తప్పుడు వార్తల ప్రచారం జరిగినట్లు గుర్తించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దాన్యం కొనుగోలులో ఇబ్బందులకు గురిచేస్తూ, కొనుగోలు అలస్యం చేస్తున్న వారిపై పిడి యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులు పర్యటిస్తూ ధాన్యం కొనుగోలు, సన్న బియ్యం పంపిణీలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని, ఇరిగేషన్ అధికారులు ఏమైన సమస్యలను ఎదుర్కొన ట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మిల్లర్లు దాన్యాన్ని దించుకోవడంలో ఇబ్బందులు కలగచేయకుండా చూసుకోవాలని, అవసరమైతే గోడౌన్ లను వినియోగించుకోవాలన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ అసత్య ప్రచారాలు జరగకుండా అధికారులు పకడ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో సిద్దిపేట జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మనుచౌదరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మహమ్మద్ హమీద్, డిపిఓ దేవకీ దేవి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై ఆఫీసర్ తనూజ, సివిల్ సప్లై మేనేజర్ ప్రవీణ్, ఎస్ ఈ అర్ డబ్ల్యు ఎస్ వెంకట్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హిమోఫీలియాను నిర్లక్ష్యం చేయొద్దు

### రక్త నిధి అధికారిణి డా.శ్రీలత



**నాంపల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** హిమోఫీలియా అనేది అరుదైన రక్త రుగ్మత అని ఇది వంశపారంపర్యంగా సంక్రమిస్తుందని రక్త నిధి వైద్య అధికారిణి డాక్టర్ బి. శ్రీలత వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఆధ్వర్యంలో రక్త నిధి కేంద్రంలో రక్తాన్ని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తున్నామన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు వివిధ వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంను పురస్కరించుకొని వారు అవగాహన కల్పిస్తూ హిమోఫిలియా లక్షణాలు పేర్కొన్నారు. హిమోఫిలియా ఉన్నవారికి చిన్న గాయాలైన తర్వాత, ఆ గాయాల పరిమాణం పెరుగుతుందని వెల్లడించారు. చర్మం క్రింద రక్త స్రావమైనట్లు సూచిస్తుందని తెలిపారు. శరీరంలోని వివిధ అవయవాలకు శస్త్ర చికిత్స చేసినచో, దంత చికిత్సలో భాగంగా దంతాలను శస్త్ర చికిత్స చేసినప్పుడు తదితర శస్త్ర చికిత్సలు చేసినప్పుడు రక్తస్రావం అధికం కావడం. కారణం లేకుండానే అకస్మాత్తుగా ముక్కునుండి రక్తస్రావం కావడం. తదితర లక్షణాలు తెలిపారు. కారణాలు వీరిలో రక్తం గడ్డకట్టే స్వభావం తక్కువగా ఉంటుందని కారణాలు తెలిపారు. హిమోఫిలియా చికిత్స రక్తం గడ్డకట్టే కారకాలను భర్తీ చేయడం. హిమోఫిలియా లక్షణాలు ఉన్నవారు డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలన్నారు. ఆరోగ్య నియమావళిలో భాగంగా ప్రతిరోజు వ్యాయామం చేయడం. దంత పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవడం, ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి అధికారి డాక్టర్ ఫణి కిరణ్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్శిలించిన కలెక్టర్



**సిద్దిపేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్ద కోడూరు గ్రామములో కొనసాగుతున్న వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల కి అధిక ప్రాధాన్యత నీస్తూ బోనస్ కూడా ప్రకటించినందున రైతులు ఎవరు కూడా పండించిన సన్నాలను దళారుల చేతికి వెళ్లకుండా ప్రభుత్వం ప్రత్యేక వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కనుక రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్మినట్లయితే మద్దతు ధరతో పాటు బోనస్ సైతం పొందుతారని తెలిపారు. పెద్ద కోడూరులో కొనుగోలు చేసిన వరి ధాన్యం మందపల్లి గ్రామం లోని ఆంజనేయ మిల్లుకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో తేమ శాతం రాగానే లోడ్ చెయ్యాలని సూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం తూకంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, తాలు తీసే యంత్రంలో క్లీనింగ్ చేశాకే లోడ్ చెయ్యాలని ఆదేశించారు. కొనుగోలు సెంటర్ల వద్ద గన్ని బ్యాగ్ లు, సుతిల్ ధారాలు, వేయింగ్ మిషన్స్ తో పాటు, వెసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు, హమాలి కూలీలకు తాగునీటి వసతితో పాటు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీవో, సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో "స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర"




**చింతూరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** చింతూరు ప్రభుత్వఆసుపత్రిలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణ పై అవగాహన, ముందుగా సిబ్బంది అందరు ప్రతిజ్ఞ చేసి ఈ-వ్యర్థాల నిర్వహణ ప్రాముఖ్యత గురించి డా.కోటిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ-వ్యర్థాలు) వల్ల పెరుగుతున్న ఆందోళన. అలానే సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందడం, ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరగడం వల్ల ఈ-వ్యర్థాలు గణనీయంగా ఉత్పత్తి అవుతున్నాయి. సరిగ్గా నిర్వహించకపోతే, ఈ-వ్యర్థాలు సీసం, పాదరసం, కాడ్మియం వంటి విషపూరిత పదార్థాల ఉనికి కారణంగా తీవ్రమైన పర్యావరణ, ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయని ఆయన అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఈ-వ్యర్థాలతో ప్రమాదాలు, సరైన రీతిలో పారవేయడం గురించి అవగాహన కల్పించారు. రీసైక్లింగ్‌ను ప్రోత్సహించాలని పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి బాధ్యతాయుతమైన రీసైక్లింగ్ పద్ధతులను పాటించాలని కోరారు. అలానే నియంత్రణ సమ్మతి ఈ-వ్యర్థాల నిర్వహణ నిబంధనలు, మార్గదర్శకాలకు కట్టుబడి ఉండేలా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ తదితరులు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి వారు నివాళులర్పించారు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## పేకాట స్థావరాల పై పోలీసుల దాడి

### మూడు కార్లు 8 సెల్ ఫోన్లు నగదు స్వాధీనం



**మనోహరాబాద్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, మనోహరాబాద్ పోలీస్ సిబ్బంది వింటర్ గ్రీన్, ఫార్మ్ హౌజ్ లలో మెరుపు దాడులను చేసి దొంగ చాటుగా పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఘటనస్థలిలో వారి వద్ద నుండి పేక ముక్కలు, 3 కార్లను, 8 సెల్ ఫోన్స్, 11 వేల 540 నగదును స్వాధీనం చేసుకున్నారు, పేక ముక్కలు ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని సిఐ రంగాకృష్ణ తెలిపారు.

## ఘనంగా పల్లవి స్కూల్ వార్షికోత్సవం

### హాజరైన ఎస్ఐ శివానందం, చైర్మన్ డాక్టర్ పీవీ రమణ




**తూప్రాన్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** పిల్లలను విద్యార్థి దశ నుండే అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని ఎస్సై శివానందం అన్నారు. తూప్రాన్ లోని లక్ష్మీ గార్డెన్స్ లో పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ పివి. రమణ ఆధ్వర్యంలో అన్యువల్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివానందం మాట్లాడుతూ మన ప్రవర్తను బట్టి పిల్లలు తమ అలవాటులను మార్చుకుంటూ ఉంటారని, వారు ఎదుట ఉన్నతంగా ఉండాలని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండే మంచి అలవాట్లను నేర్పించాలని సూచించారు. అంతేకాకుండా కరాటే, యోగ, చిత్రలేఖనం, జనరల్ నాలెడ్జ్ వంటి అనేక రంగాలలో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు అశోక్, సందీప్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.



**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో అకాల వర్షం కురవడం వలన రైతులు కష్టపడి పండించిన పంటలు ఎండ బోసిన ధాన్యం తడిసి పోయి మామిడితోటల్లో ఒక్క కాయ కూడా లేకుండా రాలిపోయినవి వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ముస్తాబాద్ మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అలాగే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు.**

*-ముస్తాబాద్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*



యాదగిరిగుట్ట మండలం యాదగిరి పల్లి చౌరస్తా నుండి గాంధీ బొమ్మ వరకు ఇటువంగపల్లి వైపు రోడ్డు మరమ్మతులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. పలుచోట్ల రోడ్డు వెడల్పు చేయాలని అలా చేయడం ద్వారా రాజపేట వంగపల్లి టౌన్ లోకి వెళ్లేందుకు సులువుగా ఉంటాయని సూచించారు.

*–యాదగిరిగుట్ట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## బనగానపల్లెలో పర్యటించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం నాడు పర్యటించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్లాస్టిక్ మరియు ఎలక్ట్రికల్ వస్తువులతోనే పర్యావరణం దెబ్బతింటుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**గోకవరం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ని పరిశుభ్రమైన పచ్చదనం, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ గా తయారుచేయడానికి గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఆసుపత్రి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లడ అరుణ కుమారి, ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డాక్టరు వనజ కుమారి, పంచాయతీ సెక్రటరీ శిరీష, పంచాయతీ కార్యవర్గ సభ్యులు పులపర్తి బుజ్జి, ఆసుపత్రి సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సహకారంతో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేసి ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది. మెడికల్ వ్యర్థాలను సేకరించి ఆసుపత్రిని శుభ్రం చేయడం జరిగింది.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### తాహసిల్దార్ అష్రిపున్నిసా బేగం

**బెల్లంకొండ, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని శనివారం స్వచ్ఛత దినోత్సవం సందర్భంగా



మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాల యంలో శనివారం ప్రాంగణంలో సిబ్బందితో కలిసి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ అష్రిపున్నిసా బేగం మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ బెల్లంకొండ మండలమును నిర్మిద్దాం, మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం మండలంలో ఉన్నప్పుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం సాధ్యం అని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కోరుకొండ, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** రాజానగరం మండలం, శ్రీరామపురం గ్రామంలో శ్రీ గణపతి దత్తాత్రేయ షిరిడి సాయిబాబా వారి రజతోత్సవ వేడుకలు వైభవంగా



నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పూజా కార్యక్రమాల్లో పీటల మీద కూర్చున్న జనసేన నాయకులు బోయిడి వెంకటేష్ దంపతులకు పట్టు వస్త్రాలు అందజేసి శుభాశీస్సులు అందజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో–ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి. అనంతరం ఆలయంలో బాబా వారిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ బాబా వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే దంపతులు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేద కుటుంబం ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే బీర్ల

**కొలనుపాక, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని కొలనుపాక గ్రామంలోని గుండె బాల నరసయ్య నరసమ్మ నిరుపేద కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సన్నబియ్యంతో భోజనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన నిరుపేదలకు సన్నబియ్యం ఎంతో జనాధరణ పొందుతుందని పేదలకు సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం సన్నబియ్యం పంపిణీ ఏర్పాటు చేసిందని అన్నారు ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు సన్న బియ్యంతో భోజనం చేస్తూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అండం, సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నీలం వెంకటస్వామి, ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కొలనుపాక, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం విజేందర్ రెడ్డి, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోన్రోజు వెంకటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎజాజ్ మాజీ జెడ్పిటిసి నీలం పద్మ మండల



కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు విజయ జ్యోతి, ఎన్ఎస్ఈఐ నాయకులు గంధ మల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి: ఏఐటియుసి




**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఈనెల 21 ,22 న శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూశనివారంభవననిర్మాణకార్మికసంఘంఏఐటీయూసీ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ–3 సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరికీ ఇంద్రమ్మ ఇళ్ళను కట్టి ఇవ్వాలని, విద్య , వైద్య ఉచితంగా అందించాలని 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కార్మికునికి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తూ మృతి చెందితే వారికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, డెలివరీ అయిన కార్మికురాలకు 50వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హరి సింగ్ నాయక్ ,బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, బిఓసి రంగారెడ్డి జిల్లా కోశాధికారి కేతరాజు నరసింహ, ధూపం నిరంజన్,సాకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో ఆందోళనలో రైతాంగం





- ఈదురు గాలులు, వడగండ్లతో వరి, మామిడి పంటలకు తీవ్ర నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు
- నష్టపోయిన పంటలను పరిశీలించిన కాంగ్రెస్ ఇన్చార్జి కేకే

**ముస్తాబాద్ద, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఈదురు గాలి వడగండ్లతో ప్రకృతి బీభత్సం. ఆరుగాలం కష్టపడిన అన్నదాతలకు కన్నీళ్లే మిగిలాయి.మండలంలోని మద్దికుంట గ్రామలో శుక్రవారం సాయంత్రం కురిసిన ఈదురు గాలులు, వడగండ్లతో తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతాంగం. వేల ఎకరాలలో వరి పంట దెబ్బతిన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.చాలా చోట్ల చెట్లు నేలకూలాయి,వరి కోతలు మొదలయ్యె సమయానికి అకాల వర్షంతో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతుల పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని కేకే అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో రైతులతో మాట్లాడించారు. నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తామని రైతులకు కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు, ఎన్ ఎస్ యు ఐ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్ పై స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సు

**తిరుపతి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్ఘాటించిన స్వర్ణ ఆంధ్ర పథకం కింద ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ ఆంధ్ర డేగా పాటించ బడుతోంది. ఏప్రిల్ 19న నిర్వహించనున్న స్వచ్ ఆంధ్ర డే థీమ్, ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహనను ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ పి పి సి బి, నుండి ఎస్ ఎస్ ఎస్, మురళి(ఎస్ ఈ) రాజశేఖర్(ఈ ఈ) అమర రాజా సంస్థ సి ఓఓ, సి. నరసింహులు నాయుడు, తిరుపతి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య మాట్లాడుతూ పరిశ్రమలలో నిర్వహించే ఈ-వేస్ట్ నిర్వహణ పద్ధతులు గృహస్థాయిలోని ఈ-వేస్ట్ సేకరణ కంటే మెరుగ్గా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ గృహస్థాయిలో ఈ-వేస్ట్ నిర్వహణను మెరుగుపర్చేందుకు కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ చర్యల్లో అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ సహకారాన్ని కోరారు. అదేవిధంగా, అమరరాజా సంస్థ చేపట్టిన జి హెచ్ జి, ఎమిషన్స్ నెట్ జీరో లక్ష్య సాధనకు సంబంధించిన కృషిని ఆమె ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణకు కంపెనీ కట్టుబాటును ఆమె గుర్తించి అభినందించారు. ఎస్.ఎస్.ఎస్.మురళి, సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ (ఏపి పిసి బి) ఈ-వేస్ట్ నిర్వాహనం తీవ్రతను వివరించగా, ఇది పర్యావరణంపై కలిగించే దుష్పరిణామాలను వివరంగా తెలియజేశారు. సి.నరసింహులు నాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్, ఆరోగ్యం, భద్రత పర్యావరణం (హెచ్ ఎస్,ఈ) ఉత్తమ విధానాలపై మాట్లాడుతూ, సంస్థ చేపడుతున్న స్థిరత్వ



(సస్టైనబిలిటీ) చర్యలను వివరించారు. ప్రత్యేకంగా 2050 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించేందుకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన దృష్టి సారించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రారంభమైన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పథకం (ఇ-చెక్) థీమ్ క్రింద నిర్వహించబడింది. దీని ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలో పర్యావరణ నిబంధనల అమలును బలపరచడమే.ఈ సందర్భంలో డెమోస్, అవగాహన సెషన్లు, పరిశ్రమల ప్రతినిధులతో పరస్పర చర్చలు జరిగాయి, తద్వారా స్థిరమైన వ్యర్థ నిర్వహణ పద్ధతులు ప్రోత్సహించబడ్డాయి. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్, జాతీయ, రాష్ట్ర స్థాయిల వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలతో అనుసంధానమవుతూ కార్పొరేట్ పర్యావరణ బాధ్యతకు ఆదర్శంగా నిలుస్తోంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలానికి చెందిన చెందిన వైస్ చైర్మన్ మధిర రవి (54 వేలు) పిట్ల రాజు (60 వేలు)రూ అలాగే రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన చాకలి సాయిలు (ఆరు వేలు) తొంటా సాయమ్మ (35 వేలు)రూ పోసన్న గారి సంధ్య (17 వేలు) కొత్తపల్లి గ్రామానికి చెందిన నీరుడి రజిత (18,500) లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో దోహద పడుతుందని అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి మహిళలకు ఉచిత



ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతులకు రుణమాఫీ పేదలు కోసం సన్న బియ్యం అలాగే సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి కాంగ్రెస్ పార్టీ అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ మన్నె కృష్ణ జలా శంకర్ నారాయణరెడ్డి జింకల వెంకటేష్, శ్రీకాంత్ సప్తగిరి సెట్ బెతయ్య తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దివస్ కార్యక్రమంలో భాగంగా రాజానగరం గ్రామంలో స్వచ్ ఆంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీని ప్రారంభించి, ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

*–కోరుకొండ, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా పని చేద్దాం

### లిరుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



**కోరుకొండ. ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పరిశుభ్రమైన వాతావరణం కోసం,మంచి ఆరోగ్యం కోసం స్వచ్ ఆంధ్రప్రదేశ్ – స్వచ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో రుడా కోతగుంట పార్కులో స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే కాదు ప్రజల ఆరోగ్యం గురించి కూడా ఆలోచిస్తారని.ఇందులో భాగంగానే ప్రతి నెల 3వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ప్రతినెలా మూడో శనివారం అందరం కలిసి స్వచ్ఛ ఆంధ్ర దిశగా పని చేయాలని. మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా అందరం పని చేద్దాం. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్ర అవుతుందని తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ జాతరకు తరలి రావాలి

### 10 ఏండ్ల పాలనలో రాష్ట్రాన్ని కెసిఆర్ దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రబోలు

**అంబర్ పేట, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** వరంగల్ లో ఈనెల 27న నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జాతరల తరలిరావాలని ఆ పార్టీ అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అంబర్ పేట లో



ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల గుండెలు అదిరేలా సభకు బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు నేడు రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పుకుంటూ నిర్బంధ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పాలన చేతకాని దద్దమ్మ లకు కేసిఆర్ ను విమర్శించడం తగదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎనలేని అభివృద్ధి జరిగిందని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్ గా మాజీ సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారని తెలిపారు. ప్రస్తుతం యావత్ తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారని, బిఆర్ఎస్ శ్రేణులు సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. రజతోత్సవ సభ చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

## ఆలేరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ గుప్తా

**ఆలేరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్య భవనం వద్ద ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సముద్రాల కుమా ర్, ఆర్యవైశ్య సంఘం



రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి వీరేశం గుప్తా అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం పట్టణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆలేరు పట్టణ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా సముద్రాల శ్రీనివాస్ గుప్తాను శాలువాతో సన్మానించిన ఆర్యవైశ్య సంఘం కార్యకర్తలు నాయకులు సన్మానించారు. శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల నెరవేస్తానని సముద్రాల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షుడు అన్నారు. ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ సముద్రాల రవి కోశాధికారి సముద్రాల శీను బిల్వార్ సహకార దర్శి తోట ప్రశాంత్ పొద్దుటూరి కుమార్ వీఆర్వో చౌలెట్ నాగేశ్వర్ కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు మల్లికార్జున్ నాగబండి నాగేందర్ పడకంటి సందీప్ మురారిశెట్టి వెంకటేష్ మురారి శెట్టి అశోక్ పొద్దుటూరు మల్లేశం ముఖ్య సలహాదారులుగా పసుమనూరు వీరేశం సముద్రాల సత్యం సిహెచ్ ప్రకాష్ తాటికొండ ఉపేందర్ గంప కృష్ణ సముద్రాల శ్రీధర్, వెంకటేష్ నాగబండి జగదీష్ గుండె అంజయ్యను ఎన్నుకోవడం జరిగింది.



క్రీస్తు పునరుత్థానం చెందిన రోజును ఈస్టర్‌గా జరుపుకుంటామని, ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఉత్సాహం, ఆరోగ్యం, శాంతి సామరస్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీస్తు బోధనలు ప్రేమ, ఆప్యాయతను పెంచాయని మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు అన్నారు. క్షమ, త్యాగం, కరుణ, సత్యానికి ఏసుక్రీస్తు ప్రతిరూపం అని చెప్పారు. గుడ్ ఫ్రైడేనాడు శిలువ వేసిన తర్వాత క్రీస్తు పునరుత్థానం చెందిన రోజును ఈస్టర్ గా జరుపుకుంటారని పేర్కొన్నారు.

*-బెల్లంకొండ, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## వక్ఫ్ సవరణ బిల్లును రాష్ట్రంలో అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణుల ర్యాలీ



**రామంతాపూర్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలో బిజెపి శ్రేణులు నిర్వహించారు. రామంతపూర్ శివాజీ విగ్రహం నుండి రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో వేల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తాతో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు, ఉప్పల్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు వివిధ మోర్చాల, డివిజన్ ల నాయకులు, కాలనీవాసులు, ముస్లిం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిన వర్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లును రాష్ట్రంలో అమలు చేస్తే ముస్లింలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. బిల్లును రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ముస్లింలకు అన్యాయం జరుగుతుందన్నారు. ముస్లింల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసిందని పేర్కొన్నారు.

## నేరేడ్మెట్ లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** క్రైస్తవ సోదరులు 'రన్ ఫర్ జీసస్" నేరేడ్మెట్ చౌరస్తాలో శనివారం నిర్వహించారు. పాస్టర్ రాజు ఇసాక్, యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ మల్కాజిగిరి నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం నేరేడ్ మెట్ ఎక్స్ రోడ్ నుండి మల్కాజిగిరి సర్కిల్ వరకు విజయవంతంగా కొనసాగింది. ఈస్టర్ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ ఐక్యత, శాంతి సామరస్యత సందేశాన్ని అందించింది. ఈ ర్యాలీ విజయవంతానికి సహకరించిన రాచకొండ పోలీసులకు, మల్కాజిగిరి మున్సిపల్ అధికారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

### పటాన్చెరులో ఘనంగా జీసస్ ఫర్ రన్ కార్యక్రమం

### హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సమానత్వానికి దోహదం చేశాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శనివారం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహనాల ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఒక్కరి పట్ల ప్రేమ, అనురాగం ఆప్యాయతో మెలగాలని క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వవ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, జీవన్, నరేష్, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



లశాంతినగర్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు విప్పు సత్యం సంతాప సభ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల మాజీ జడ్పీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్ భూక్యా చందు నాయక్ బానోత్ రాజేష్ ధారావత్ వికాస్ బొల్లి అప్పారావు, సోది కోటేశ్వరరావు మాజీ ఉప సర్పంచ్ మూతి కోటేశ్వరరావు పొడుగు హరీష్.జీడిగ ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ కల్తీ ఆదినారాయణ తదితరులు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

*-కారేపల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

# అధికారుల నిర్లక్ష్యంతో.. ఏడు కోట్ల హెచ్ఎండిఏ నిధులు వాపస్

- వాపస్ వెళ్లిన నిధులను తిరిగి తేవాల్సిన బాధ్యత అధికారులదే
- కొత్తూరు మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**షాద్ నగర్/కొత్తూరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వివిధ పనుల రూపంలో పూర్తి చేయుటలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అధికారుల నిర్లక్ష్య దోరనిపై మండిపడ్డారు. శనివారం కొత్తూరు పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ లావణ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశముకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎండిఏ నిధుల నుండి 10 కోట్ల నిధులు మంజూరు కాగా అందులో కేవలం మూడు కోట్ల నిధులకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తిచేసి ఏడు కోట్లకు సంబంధించిన పనులను పూర్తి చేయటంలో అధికారులుగా పూర్తిగా నిర్లక్ష్యం వహించి ఏడు కోట్ల నిధులు వాపస్ పోవటానికి కారణమయ్యారు. అంతేకాకుండా వాపసు పోయిన ఏడు కోట్ల హెచ్ఎండిఎ నిధులను తిరిగి తీసుకొచ్చి గతంలో ఏ పనుల కోసమైతే తీర్మానాలు చేశారో, అదే పనులకు నిధులను కేటాయించి అభివృద్ధికి పాటుపడాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలోని కౌన్సిలర్లకు ప్రోటోకాల్ సమస్య ఉందని మున్సిపాలిటీలో ఏ వార్డులో ఏంపని జరిగినా ప్రతి కౌన్సిలర్లకు సమాచారాని తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా వచ్చే రెండు మూడు మాసాలు మున్సిపాలిటీలో ఎటువంటి నీటి సమస్య రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చాలని అధికారులకు సూచిస్తూ ప్రతి కౌన్సిలర్ కు ఉన్న ప్రత్యేక నిధులతో తమ వార్డులో అభివృద్ధి కోసం నిధులను పొందే హక్కు ఉందని కౌన్సిలర్లకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాల్ రాజు, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాధవి గోపాల్ గౌడ్,చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీను, సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,హెమావతి, జయమ్మ, మాదారం నర్సిములు గౌడ్, ప్రసన్న యాదయ్య,కరుణశ్రీ మరియు పురపాలక సంఘం అధికారులు తదితరులు హాజరైనారు.

# ఏలేరు కాలువలు శుభ్రం చేసిన ఇరిగేషన్ అధికారులు





**కిర్లంపూడి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఏలూరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు పెద్దాపురం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి నీటిపారుదల కాలువలు మన పొలాలకు జీవనాధారం సమృద్ధిగా పంట కోసం వాటిని శుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని రక్షించుకుందాం అని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జన వనరుల శాఖ ఆధ్వర్యంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ నిర్వహించిందని మన ఆరోగ్యానికి పర్యావరణం శుభ్రంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో పంటలు పండి సమృద్ధిగా దిగుబడిన రావాలన్నా నీటి కాలవలను శుభ్రం చేసుకుని వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జెడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ముక్కొల్లు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, జగ్గంపేట డిసి నీలం శ్రీను, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటి బాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబు, తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, కుర్ల చినబాబు వీరవరం, తామరాడ, బు, కిర్లంపూడి నీటి సంఘాల అధ్యక్షులు అనుకుల వీర రాఘవ, గొంతిన బాబ్జి, శరకణం వీర వెంకటరమణ, తూము శ్రీరామ్ మూర్తి, తోట సర్వారాయుడు, పెద్దాపురం డిసి రాజశేఖర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ రవికుమార్ ఏ ఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భర్తను హత్య చేయించిన భార్య



### నిందితులనుండి ఐదు లక్షల 50 వేల నగదు, ఎటియోస్ కారు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం

**పెబ్బేరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** కామంతో కళ్లు మూసుకు పోయి అక్రమ సంబంధాలకు, ఇతర వ్యామోహాలకు అలవాటుపడి భార్య భర్తను,భర్త భార్యను లేదా కడుపున పుట్టిన పిల్లలను చంపుకొని నిర్దాక్షణ్యంగా కుటుంబాలను చిదిమేసుకుంటున్నారు.ఇలాంటి సంఘటనే వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతని భార్య సునీత గత కొంత కాలంగా నరేశ్ అనే మేస్త్రి దగ్గర పని చేస్తున్న క్రమంలో అక్కడే పనిచేస్తున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ అనే వ్యక్తితో సునీతకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయం సునీత భర్తకు తెలిసి అరవింద్ ను హెచ్చరించడం జరిగింది. అప్పటి నుండి మృతుడు తన భార్యను ఇబ్బంది పెడుతున్నాడు. అందుకు పగతో సునీత తన భర్త అడ్డు తొలగించమని అరవింద్ కు చెప్పినది. మార్చి18 రోజు సాయంత్రం అరవింద్ తన స్నేహితులు అయిన భగవంతు,గిరి ముగ్గురు అయ్యవారిపల్లిలో మద్యం తాగుతూ హత్య చేశారు. నిందితులు నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందని ఎస్పి రావుల గిరిధర్ తెలిపారు. ఈ కేసును చేధించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును, బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బంది వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, కొత్తకోట సీఐ రాంబాబు,పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్ రెడ్డి, కానిస్టేబుళ్లు మురళి, వెంకట్రాములు, నరసింహ, మధు, బాలరాజు,మహిళ కానిస్టేబుల్, అనిత, ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కోత్తకోట సీఐ రాంబాబు,స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు వెంటనే చెల్లించండి

### నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**దమ్మాయిగూడ, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మునిసిపల్ సిబ్బంది జీతాలకు సంబంధించి బిజెపి నాయకుడు నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చెంద్రారెడ్డి దమ్మాయిగూడ మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చెంద్రారెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో మున్సిపల్ సిబ్బంది ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రక్కన ఉన్న నాగారం మునిసిపాలిటీ ఫిబ్రవరి జీతాలు చెల్లించిందని, దమ్మాయిగూడ మునిసిపల్ సిబ్బందికి జీతాలు ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయం పై వెంటనే చర్యలు తీసుకోవాలని కౌకుట్ల చంద్రారెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ప్రతి నెల జీతాలు వస్తానే గడువని పరిస్థితిలో మునిసిపల్ కార్మికులు వున్నారని అది ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారులు అలసత్వం వహించడం సారికదాని ఆయన అన్నారు. ఈ విషయంపై సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని లేనిపక్షంలో సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన చెపడుతామని ప్రభుత్వంను, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు రాము, మోరా నాగమల్లా రెడ్డి, సామల భరత్ రెడ్డి, డొంకెన రవీందర్ గౌడ్, రామిడి బాపి రెడ్డి, మహిళా మోర్చా మునిసిపల్ అధ్యక్షురాలు రొట్టం ప్రశాంతి, దాసరి సురేందర్ రెడ్డి, దాసరం సతీష్ కుమార్, కె కుమార్, యాపిపిటి ఆంజనేయులు, తాడుక కృష్ణ, సాయి కృష్ణ చారి, చక్రపాణి, ఆర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన తుంబూరు



**ఖమ్మం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. 101మంది లబ్ధిదారులకు సుమారు రూ. 35లక్షల విలువ చేసే చెక్కులను అందించారు.ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ,మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.



అల్వాల్ డివిజన్ పరిధిలోని వాసవి ఎన్‌క్లేవ్‌లో శనివారం స్థానిక కార్పొరేటర్ శాంతి రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో చేపడుతున్న బకెట్ క్లీనింగ్ పనులను ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ డిసిల్టింగ్ పనులు సంపూర్ణం గా, సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, రామారావు, చందు, కృష్ణారెడ్డి, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*-అల్వాల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి



**అల్వాల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఈస్టర్ ఫెస్టివల్ శుభ సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని సుభాష్ నగర్ లో శనివారం 'రన్ ఫర్ జీసస్ ర్యాలీ' నిర్వహించారు.ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సుభాష్ నగర్ గ్రౌండ్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి హజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో క్రైస్తవ సోదరులు, యువతులతో కలిసి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మధ్య కక్షలకు తావులేని ప్రేమ, దయ సహనం క్షమించే గుణము మానవ సమాజానికి ముఖ్యమని ఏసుక్రీస్తు బోధించిన రోజు అని ఆయన తెలిపారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని క్రైస్తవ సోదరుల పర్యవేక్షణలో కొనసాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, చిత్తయి డేవిడ్, సుధాకర్, సాలమన్, మోసెస్,శేఖర్, మృత్యుంజయ, అబ్రహం, వేణునాదం, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సరస్వతికి విగ్రహావిష్కరణ

### పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని సూర్య తండ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయరాజు అనంతరం పాఠశాల ఆవరణంలో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ దాతలు అజ్మీర సౌమ్య, పద్మ దంపతుల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జూబ్లీహిల్స్ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందంటూ పాఠశాలలో విద్యాభ్యసించే పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్య బోధించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓజయరాజు,పాఠశాలహెచ్ఎం,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయు రాలు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ జిల్లా నలగొండ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రఘుపతి బదిలీపై దేవరకొండ డివిజన్ కు వెళ్తూన సందర్భంగా పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ఘనంగా శాలతో శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

*-నల్గొండ. ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## పేదల ఆరోగ్యం కోసం వైద్య శిబిరం

### అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



**మధిర, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** పట్టణ, గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అన్నారు. శనివారం మధిర పట్టణంలోని టీవీఎం స్కూల్ ఆవరణలో హైదరాబాద్ గ్రేస్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని మల్లు నందిని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం పట్ల పట్టణ,గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం,అజాగ్రత్తగా వ్యవహరిస్తారని,వారికి అవగాహన కల్పించేందుకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు చిన్న చిన్న వ్యాధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అవే పెద్ద రోగాలుగా మారుతున్నాయని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఆమె సూచించారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరంలో గ్రామీణ,పట్టణ ప్రజలకు,విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ హాస్పిటల్ వైద్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** హైదరాబాద్ శంకరపల్లికి చెందిన ఉడతనేని మధు సూదనరావు,జ్యోతిశ్రీల కుమారుడు వికాస్ వివాహం,ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణానికి చెందిన బొప్పన ఖాదర్ బాబు,ఉమాజ్యోతిల కుమార్తె నాగప్రియతో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై, నూతన వధూవరులను నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి సంతోషంగా దాంపత్య జీవితం సాగించాలని, ఆశీర్వదించారు. వధూవరులకు ఉజ్వల భవిష్యత్తు కోరుతూ హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**లోకేశ్వరం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మండలంలోని రాజుర గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లను ఇటీవల గురుకుల ఎంట్రెన్స్ వివిధ గురుకుల పాఠశాలకు ఎంపికైన 29 మంది సీ ట్లు సాధించడం గర్వకారణమని హెడ్మాస్టర్ జెడ్ల రాజేశ్వర్ అన్నారు. సీట్లు పొందిన జ్ఞాపికాలతో సన్మానించారు. సన్మాన కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ తోకల సరస్వతి పాల్గొన్నారు. విద్యార్థులకు ఉన్నతంగా ఎదగాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కష్టపడి పని చేశారని అభినందించారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో పోషకుల కమిటీ చైర్మన్ జిలకరి సాయి ప్రసాద్ ముజాహిద్,ఆర్ల నరేష్, వి డి సి సభ్యులు ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో ఐదవ తరగతి పిల్లలకు నాలుగవ తరగతి పిల్లలు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు.




**ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 2025 వార్షికోత్సవం జరిగినది. ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కాశీం, టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, ఆలేరు ఎస్సై కోమండ రజనీకర్ రెడ్డి,ప్రజా ఉద్యమ పాట రచయిత గాయకురాలు పౌర హక్కుల సంఘం నేత బంద్రు విమలక్క, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.**

*–ఆలేరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):*

## ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

**డోర్నకల్, ఫిబ్రవరి 19 (నిఘా న్యూస్):** బడుగు బలహీన హరిజన గిరిజన మైనార్టీల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ శత జయంతి వేడుకలు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పరిశీలకులు చంద్రశేఖర్ అన్నారు, శనివారం మున్సిపల్ కేంద్రం లోని జైన్ భవన్ లో డోర్నకల్ నియోజకవర్గస్థాయి సెమినార్, జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ వలనే ఏర్పాటు వలనే బడుగులకు ఓటు హక్కు రిజర్వేషన్లు ఏర్పాటు అయ్యాయని ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గొప్పగా అభివందిస్తున్నారని అలాంటి మహనీయుడి శత జయంతి వేడుకలనుబిజెపికేంద్రం రాష్ట్ర లలో నిర్వహిస్తున్నామని, అలాంటి నాయకుడు రిజర్వేషన్ ఓటు హక్కు కల్పించడం వలనే బడుగు బలహీన హరిజన గిరిజన మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు ఏనాడు అంబేద్కర్ ను గుర్తించలేదని, ఆనాటి యునైటెడ్ ఫ్రంట్ ప్రధాని వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా ఉండగా పార్లమెంట్లో వాచ్ బై నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని బిజెపి పార్టీ బడుగు బలహీన హరిజన గిరిజన మైనార్టీలకు అండగా ఉంటూ దేశ ప్రజలకు సేవలు అందిస్తున్నామని ప్రజల పక్షాన ప్రజలకు అండగా ఉంటూ దేశానికి రాష్ట్రాలకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అని అన్నారు, ఈ సెమినార్ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ప్రేమేందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు డోర్నకల్ పట్టణ మండల అధ్యక్షుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి పంచాయతీ ఎదుట గ్రామస్తులు ధర్నా

### సమస్యలు పరిష్కారించాలని డిమాండ్



**కారేపల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** సింగరేణి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు లేక దారులు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీలు, సీసీ రోడ్డులు వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలకు చేసుకున్న దరఖాస్తులు వెంటనే పరిశీలించి లబ్ధిచేకూర్చలని నినదించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో సమస్యలు తిష్టవేశాయన్నారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న డ్రైనేజీ పూడిక తీయక దోమలకు నెలవుగా మారిందన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అన్నికాలనీలలో పైప్ లైన్ వేయాలన్నారు. రైల్వే లైన్ విస్తరణలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్నారని, వారికి బహిరంగ మార్కెట్‌కు మూడిరతల పరిహారంతో పాటు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీ హాస్టల్‌కు పక్కా భవనం, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. పోడు సాగు చేసుకుంటున్న గిరిజనేతర పేదలకు పోడుకు హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలు దరఖాస్తుల చేయటంతోనే ఆగిందని వాటినే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుండా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కే.ఉమావతి, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, అన్నవరపు కృష్ణ, పాసిన్ని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, కొండెబోయిన రమ్య, సంతోష్, సాత్విక్, రాజలింగం, తాళ్లూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీలో సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేసారు. ప్రభుత్వ పథకాలు వెంటనే అమలు చేయాలని డబల్ ఇండ్ల కాలనీకి వెళ్ళు రహదారిని బీటీగా మార్చాలని, త్రాగునీరు, అంతర్గత రహదారులు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, నాయకులు షేక్ సైదులు, సురభి కొండలు, మేస్త్రీ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటిద్దాం స్వర్ణాంధ్ర సాధిద్దాం



### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సిరి చందన

**క్రోసూరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి చందన మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ క్రోసూరు మండలమును నిర్మిద్దాం, మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం మండలంలో ఉన్నప్పుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం సాధ్యం అని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం ఈ- చెక్ అనే థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు హెల్త్ ప్రొవైడర్ హరిప్రియ ఫార్మసిస్ట్ ఫాతిమా ఫాతిమా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్న మంత్రి సీతక్క




- గత పాలకుల తప్పిదాల మూలంగా అభివృద్ధిలో వెనుకబడ్డాం
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్షలో ఇన్చార్జి మంత్రి సీతక్క


**లోకేశ్వరం, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** గతంలో నియోజకవర్గ అభివృద్ధి కాగితాలకే పరిమితమైందని, పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా నిధులు మంజూరైనప్పటికీ, అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆవేదన వెళ్లగక్కారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అధ్యక్షతన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అభివృద్ధి సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎఫ్ డి ఆర్ ప్యాకేజీలో చింతల్ బోరి టు మహాగాం, కల్లూరు టూ మోత్కుపల్లి, కోతుల్ గావ్ టు వాడి గ్రామాలకు వెళ్లడానికి బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ,సంవత్సరాల తరబడి పనులు ప్రారంభం కాలేదన్నారు. పనులను రివైజ్ చేసి నిధులను పెంచి,వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. కాగితాల్లో ప్రోగ్రెస్ మాత్రమే ఉందని, అభివృద్ధి నత్తనడకన ఉందని అధికారుల వైఖరిని ఎండగట్టారు. జిల్లా అధికారులు సమస్యలను సీరియస్ గా తీసుకోవడం లేదని, ఇకనైనా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అదేవిధంగా నియోజకవర్గంలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మారుమూల గ్రామాల్లో, తండాల్లో సమస్య తీవ్రతరంగా ఉందన్నారు. వేసవి ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం ఏంటన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే పటేల్ సూచించిన అంశం లో సీరియస్ గా దృష్టి సారిస్తామని, పనులను వేగవంతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు.

# ఆర్టీసీ బస్ సర్వీస్ ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే



**కారేపల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఇల్లందు నుండి కారేపల్లి, గేటుకారేపల్లి, కమలాపురం మీదిగా ఖమ్మం వరకు నడిచే నూతన ఆర్టీసీ సర్వీస్ ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం ప్రారంభించారు. ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి ఆలయం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి పచ్చ జెండా ఊపి బస్ సర్వీస్‌ను ప్రారంభించారు. బస్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రయాణించారు. అనంతరం ఎమ్మెల్యే సూర్యతండా ప్రాథమికోన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు కలుపుతూ బస్ సర్వీస్ ప్రారంభించటం అనందంగా ఉందన్నారు. ఈ సర్వీస్‌ను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, పెద్దబోయిన ఉమాశంకర్, గుగులోత్ పద్మమంగ్యా, ఎండీ.యాకూబ్ అలీ, నాగండ్ల జగన్, బోడా సెట్రాం, బానోత్ పద్మావతి, దారావత్ హేమలతబాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## యధేచ్ఛగా.. ఫుట్ పాత్ ఆక్రమణలు




**మల్కాజిగిరి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సఫిల్ గూడలో ఫుట్ పాత్ ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు. సరి కదా ఇదే అదనుగా భావించిన ఆక్రమణ దారులు కమర్షియల్ షెటర్ దుకాణం వేసుకుని ఎంచక్కా కిరాయికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నా మల్కాజిగిరి సర్కిల్ అధికారులు ఎవ్వరూ చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. అసలే ఇది ప్రధాన రోడ్. పాదచారులు నడిచేందుకు వీలుగా నిర్మించిన ఫుట్ పాత్ లను పూర్తిగా మూసి వేసి, అక్రమంగా వ్యాపారం చేసుకుంటున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకో వడం లేదని వారి పని తీరుపై స్థానికులు పలువురు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఇది చాలదన్నట్టు ఫుట్ ఫాత్ ఆక్రమణతో పాటు రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో పా దచారులు నడిచేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒక్కోసారి రోడ్డుపై నడక సాగించే పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రభుత్వం లక్షలకు లక్షలు వెచ్చించి ఫుట్ పాత్ నిర్మించినా, ఇవి ఆక్రమణకు గురి కావడంతో పాదచారులకు నిరుపయోగంగా మారాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఫుట్ పాత్ ఆక్రమణ దారులపై తగిన చర్యలు తీసుకోవాలని పాదచారులు, స్థానికులు కోరారు..

## గోపరాజుపల్లి లో పోషణ పక్వాడ



**వలిగొండ, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి సెక్టార్ పరిధిలో గోపరాజు పల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం పోషన పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ బాలమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి ఒక్కరు కూడా గర్భిణీ స్త్రీ నాలుగు ఏ ఎన్ సి చెకప్ లు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం టాబ్లెట్లు కచ్చితంగా ఉపయోగించాలని సూచించడం జరిగింది. ఐరన్ కంటెంట్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా బాలామృతం యొక్క ఉపయోగాలను వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి అంగన్వాడి టీచర్ సలిగంజి మణెమ్మ, చిత్తాపురం అంగన్వాడి టీచర్ మంజుల, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత ,ఏఎన్ఎం వినోద, సుస్మిత, ఆశా నీరజ,ఆయా దేవేంద్ర, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆలేరులో హైకోర్టు జడ్జి సుజనకు ఆత్మీయ సత్కారం



**ఆలేరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం ఆలేరు పట్టణానికి చెందిన కళాసికం సృజన తెలంగాణ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం మొదటి సారిగా ఆలేరుకు విచ్చేయడంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని కళాశికం శ్యామ్. గృహంలో సుజనాకు రాష్ట్ర వ్యాయామ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ,పూల నాగయ్య శాలువతో సన్మానించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేరిగాడి ,వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీజని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ ప్రకటనతో మహిళా నేతల్లో
# చిగురించిన ఆశలు

**నేతల భార్యలకు కాకుండా యాక్టివ్‌గా పనిచేసే మహిళా నేతలకే టికెట్లు**

**అంబర్‌పేట, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** పార్టీలో యాక్టివ్ గా పనిచేసే మహిళ నేతలకే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని, నాయకుల భార్యలకు ఎట్టి పరిస్థితుల్లో టికెట్లు ఇవ్వబోమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటనపై అంబర్ పేట నియోజకవర్గంలోని ఆ పార్టీ మహిళా నేతల్లో సర్వత్ర హర్షాతిరేకం వ్యక్తం అవుతుంది. శుక్రవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో పార్టీ మహిళ నాయకులతో సమావేశమైన కేసీఆర్ ఈ మేరకు ప్రకటన చేశారు. దీనిపై శనివారం పత్రికల్లో వార్తలు రావడంతో దీనిపై సర్వత్ర చర్చ ప్రారంభమైంది.దేశంలో త్వరలోనే మహిళా బిల్లు రాబోతున్నదని, ఆ బిల్లుతో మహిళలకు 33 శాతం సీట్లు వస్తాయని సమావేశంలో బిఆర్ఎస్ అధినేత పేర్కొన్నారు. నాయకుల భార్యలకు కాకుండా పార్టీలో యాక్టివ్ గా పనిచేస్తున్న మహిళ నేతలకే సీట్లు ఇస్తామని, రాబోవు రోజుల్లో రాజకీయాల్లో ప్రత్యక్షంగా తిరిగే మహిళలకు అవకాశాలు లభిస్తాయని కెసిఆర్ చెప్పారు. కేసీఆర్ ప్రకటన అంబర్ పేట నియోజకవర్గంలోని మహిళా నాయకుల్లో సంతోషాన్ని నింపింది. ప్రస్తుతం నియోజకవర్గంలోని అంబర్ పేట మినహా బాగ్ అంబర్ పేట్, గోల్నాక, కాచిగూడ, నల్లకుంట డివిజన్ల నుండి మహిళా కార్పొరేటర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కెసిఆర్ చెప్పిన ప్రకారం రాబోవు రోజుల్లో 33 శాతం సీట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ తరపున జిహెచ్ఎంసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు బాగ్ అంబర్ పేట్, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకులు ఆసక్తి చూపుతున్నారు. పార్టీ నేతల భార్యలకు కాకుండా, పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే మహిళా నాయకులకు టికెట్లు ఇస్తామనడం వారిలో మరింతగా ఆశలు పెరిగిపోయాయి. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడిన మహిళా నేతలు ఈసారి తమకు తప్పక టికెట్ వస్తుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనప్పటికీ కేసీఆర్ ప్రకటన నియోజకవర్గంలోని మహిళా నేతలు మనో ధైర్యాన్ని నింపింది.

## ఇందిరమ్మ సాగర్... వేముల కత్వను
# కబ్జాదారుల నుండి రక్షించాలి

**ఇరిగేషన్ డిఈ చెన్నకేశవరెడ్డికి సిపిఎం నేతల వినతి**



**అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా ,అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి అనాజ్ పూర్ గ్రామంలో ఇంద్రమ్మ సాగర్ , వేముల కత్వను జీనియస్ కన్స్ట్రక్షన్ వారి నుండి రక్షించి, ఎఫ్ టి ఎల్ బఫ్ఫర్ జోన్ సర్వే చేసి హద్దురాలు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం ఇబ్రహీంపట్నం ఇరిగేషన్ డి ఇ చెన్నకేశవరెడ్డికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ వేముల కత్వ ఇప్పటికే ఫిలిం సిటీ వాళ్ళు ఎఫ్ టి ఎల్ లో అక్రమంగా భారీ గోడ నిర్మించారు. మరో ప్రక్క రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వేముల కత్వా , ఇందిరమ్మ సాగర్ ఎఫ్ టి ఎల్ , బఫ్ఫర్ జోన్ లో పైన కొండలు, గుట్టలు పగలగొట్టి చెరువులో వేసి భారీగా రోడ్డు వేస్తున్నారు. సిపిఎం పోరాట ఫలితంగా చెరువులు నుండి మట్టి రాళ్లు తీసుకున్నప్పటికీ, వెంటనే సర్వే చేసి ఎఫ్ టి ఎల్ , బఫ్ఫర్ జొన్లను గుర్తించి హద్దులు ఏర్పాటుచేసి వాటిని రక్షించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నర్సింహ కోరారు. కత్వాను మరియు ఇందిరమ్మ సాగర్ పారదర్శకంగా, ఎటువంటి అధికారులకు ప్రలోభాలకు లొంగకుండా సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వర్కల ముత్యాలు, కావలి జంగయ్య, కావలి రాములు, మహేష్ , రవి, వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌ను విమర్శించేందుకు
# ఎంత ప్యాకేజీ ముట్టింది

- శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి రోజా దిష్టిబొమ్మ దహనం
- శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి వినుత కోట



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణం లోని పెళ్లి మండపం సెంటర్ లో జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా, రోజా దిష్టి బొమ్మకు చెప్పుల మాల వేసి, ప్యాకేజ్ అన్నందుకు రోజా దిష్టి బొమ్మని చొప్పుతో కొట్టి, దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. రోజా కబడ్దార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజా కి నగిరి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా బుద్ది రాలేదని, నోటికి వచ్చినట్టు పవన్ కళ్యాణ్ గురించి పదే పదే వాగడం సరికాదని హెచ్చరించారు. రోజాని ప్రజలు మరిచిపోయారని, ఎలాగైనా లైమ్ లైట్ లో ఉండడానికి ప్రయత్నిస్తూ ఇలాంటి చిల్లర మాటలు పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి చేస్తుందని మండి పడ్డారు. ఎంత ప్యాకేజ్ తీసుకుని పవన్ కళ్యాణ్ గురించి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇప్పటికీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్నానని, మరొక్క సారి పవన్ కళ్యాణ్ పైన నిరాధార ఆరోపణలు చేసి, చిల్లరగా మాట్లాడితే నగిరిలో రోజా ఇంటిని ముట్టడించి, అక్కడే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, నాయకులు కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, తోట గణేష్, చిన్న తోటి నాగరాజు, చంద్ర శేఖర్ రావు, లక్ష్మి, రాజ్య లక్ష్మి నితీష్, వెంకట రమణ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శీను, వినోద్, లక్ష్మణ్, మహేష్, సురేష్, దుమ్ము, దినేష్ తదితరులు పెద్ద ఎత్తున నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో విద్యార్థులు అప్ గ్రేడ్ కావాలి

- ఉప్పల్‌లో కురుమ విద్యార్థుల శిక్షణా తరగతులను ప్రారంభించిన ఐపిఎస్ అధికారి రాహుల్ హెగ్డే



**హైదరాబాద్, ఏప్రిల్ 19(నిఘా న్యూస్):** ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో కురుమ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ శిక్షణ తరగతులను రాహుల్ హెగ్డే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు పైనే ఆధారపడి పనిచేస్తుందని, ఇలాంటి కృత్రిమ మేధస్సును నేర్చుకొని దేశానికి ఉపయోగపడే విధంగా సరికొత్త కార్యక్రమాలను రూపొందించాలని తెలియజేశారు. డిప్యూటీ కలెక్టర్ బుగ్గ జయమ్మ, కూళ్ల రవికుమార్ జిహెచ్ఎంసి స్పెషల్ గ్రేడ్ కమిషనర్ లు కృత్రిమ మేధస్సుని నేర్చుకొని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించుకొని దుర్వినియోగ పరచొద్దని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ, గొరిగే మల్లేష్ కురుమ మాజీ ఏజీపీ, చిందం వెంకటేష్ కురుమ అధ్యక్షులు, బర్ల కృష్ణ కార్యనిర్వాహక అధ్యక్షులు, సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ, జన్ని రఘు కురుమ, ఎర్ర శ్రీనివాస్ కురుమ ప్రధాన కార్యదర్శి, రేవు కృష్ణయ్య కురుమ ఉప్పల్ అసెంబ్లీ కురుమ సంఘం అధ్యక్షులు, గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, అసెంబ్లీ ఉపాధ్యక్షుల బెల్లం గట్టయ్య కురుమ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు, కొంద్ర హనుమంతు కురుమ, బండారి హనుమంతు కురుమ బండారి మంజుల కురుమ, గొరిగే దేవేందర్ కురుమ, కోషిక సత్యనారాయణ కురుమ నాయకులు, గొరిగే కృష్ణ కురుమ, గోపు సదానంద్ కురుమ, కొల్లు ఐలయ్య కురుమ, బట్కీర్ బీరప్ప కురుమ, బచ్చ శివ కురుమ, గొరిగి సతీష్ కురుమ, మహిళా నాయకులు ముత్యం గారి లత కురుమ, గొరిగే నాగమణి కురుమ, చిందం కావ్య కురుమ, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

**డంపును స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు**







**చింతూరు, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** చత్తీస్గడ్రాష్ట్రం లోని బీజాపూర్ జిల్లా,పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలో,ముర్కరాజ్‌గుట్ట కొండ అటవీ ప్రాంతంలో బారీ మావోయిస్టు డంప్ మావోయిస్టు లు ఏర్పాటు చేసుకున్న మరో 12 స్థావరాలు కనుక్కొని ధ్వంసం చేసిన బలగాలు జీడపల్లి క్యాంపు నుంచి కోబ్రా 208 బెటాలియన్ భద్రతా బలగాలు మావోయిస్టు సర్చ్ ఆపరేషన్ లో ముర్కరాజ్‌గుట్టలోని అడవి కొండలో బంకర్ లాంటి నిర్మాణంలో మావోయిస్టులు దాచిన డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాంక్రీట్ ఆర్‌సిసి స్లాబ్‌తో చేసిన బంకర్‌లాంటి గదిలో ఈ డంప్‌ను మావోయిస్టులు దాచి ఉంచారు.బంకర్ లాంటి గది 20%శ%08 అడుగుల పరిమాణంలో ఉంది. అందులో6 సోలార్ ప్లేట్లు, 06 జెర్కిన్స్,2 మావోయిస్టు యూనిఫారాలు, 2 సీలింగ్ ఫ్యాన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కొండ ప్రాంతానంతా వెతకగా, గుట్ట చుట్టు ప్రక్కల మావోయిస్టు సేఫ్టీ జోన్ లా ఏర్పాటు చేసుకుని దాక్కునే 12 స్థావరాలను కనుగొని ధ్వంసం చేశారు.గతంలో కోమట్‌పల్లి, తుమ్రైల్ అడవుల్లో మావోయిస్టుల దాక్కున్న స్థలాలను ధ్వంసం చేశారు. ఆయుధాల తయారీ పరికరాలు, పనిముట్లు, పేలుడు పదార్థాలు మొదలైన వాటి డంప్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇంకా ఆ ప్రదేశమంతా జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు.దీంతో మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతుంది.

## తొలి సినిమా సక్సెస్ అవ్వాలని సమంత పూజలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి తెలుగు చలనచిత్ర హీరోయిన్ సమంత, నిర్మాతగా తొలి సినిమా ట్రాలల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించిన తొలి సినిమా సక్సెస్ అవ్వాలని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక రాహు కేతు పూజ చేయించుకుని అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేశారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద వేద పండితులు సమంతని శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈఓ సతీష్ మాలిక్ ఏ.పీ.ఆర్.ఓ రవి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్ స్టేడియంలో... నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించండి

**అంబుడ్స్ మెన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశాలు**




**ఉప్పల్, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ కు అజారుద్దీన్ పేరు తొలగింపు,పేరు తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు అంబుడ్స్ మన్ జస్జిస్ ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేశారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్ పై అంబుడ్స్ మన్ శనివారం విచారణ జరిపింది. హెచ్‌సిఏ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నారని, తన పేరు తనే పెట్టుకోవాలన్న నిర్ణయం చెల్లదని అంబుడ్స్ మన్ తేల్చి చెప్పింది. ఈ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలున్నాయని అంబుడ్స్ మన్ తీర్పు నిచ్చింది. వెంటనే నార్త్ స్టాండ్ కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ఆదేశాలు జారీ చేసింది.టికెట్లపై ఇకనుంచి ఆ పేరు ప్రస్థావన ఉండొద్దని అంబుడ్స్ మన్ తేల్చి చెప్పింది.

# కూకట్‌పల్లి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి కోటి విరాళం

- వడ్డేపల్లి జన్మదిన వేడుకల సందర్భంగా 25 లక్షల చెక్కు అందజేత
- అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 19 (నిఘా న్యూస్):** నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని శనివారం వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీత భత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, మహేందర్ నాయక్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com